సాక్షి పార్వతీపురం మన్యం

గురువారం । 2 । మే । 2024


మహిళకు అన్న ఆశీర్వాదం


జగనన్నను చూసిన వేళ.. ఆనందహేల




బొబ్బిలిలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం

సైడ్‌లైట్స్

- సీఎం సభకు నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలంతా ఉదయం 9 గంటలకే వేదిక వద్దకు చేరుకున్నారు.
- సీఎం జగన్‌కు ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సతీమణి చిన్నమ్మలు, ఎంపీపీ శంబంగి లక్ష్మీ వేణుగోపాల నాయుడు, కుటుంబ సభ్యులు హారతిచ్చి స్వాగతం పలికారు.
- బొబ్బిలి సిద్ధమా అంటూ మైక్‌ను తట్టినప్పుడు జనం హర్షం వ్యక్తంచేశారు.
- తాగునీరు అందించేందుకు జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జి శంబంగి శ్రీకాంత్, తెర్లాం ఇన్‌చార్జి సత్యనారాయణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బుజ్జి ప్రసాద్ స్వయంగా తాగునీటి బాటిళ్లను ప్రజలకు అందజేశారు.
- ఎండ వేడిమి వల్ల నాయకులు తక్కువ మందిని సీఎం ఎన్నికల సభకు తరలించాలనుకున్నారు. అయితే, మహిళలు మమ్మల్ని ఎందుకు తీసుకువెళ్లరంటూ వాదులాడి మరీ బయలు దేరడం విశేషం.
- వంగపండు ఉష వైఎస్సార్ సీపీ ప్రచార గీతాలను పాడుతూ నృత్యం చేస్తున్నప్పుడు స్థానిక యువత సెప్పులేశారు.
- జేసీఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జి శంబంగి వేణుగోపాల నాయుడు ఆధ్వర్యంలో ఎండకు సొమ్మసిల్లిన వారిని పోలీసులు నీడలో చేర్చే ప్రయత్నం చేశారు. మరికొంతమందిని 108లో ఆస్పత్రికి తరలించారు.
- ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ప్రసంగంలో ఫ్యాన్ గుర్తును చూపిస్తూ మనగుర్తు ఇదే అంటూ చెప్పినప్పుడు జనం ఫ్యాన్... ఫ్యాన్ అంటూ కేరింతలు కొట్టారు.


సీఎంకు హారతిచ్చి స్వాగతం పలుకుతున్న బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి, కుటుంబ సభ్యులు


ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర


ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు








సీఎంకు స్వాగతం పలుకుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు, ప్రజాప్రతినిధులు

బొబ్బిలిలో జన ప్రభంజనం

జనం..జనం..జనం.. ఏ దారిలో చూసినా జనహోరే..ఏ రోడ్డులో చూసినా జన ప్రభంజనమే.. భగభగ మండుతున్న సూరీడును సైతం లెక్కచేయకుండా..ఎన్నికల ప్రచారానికి వచ్చిన అభిమాన నేతకు బొబ్బిలి వాసులు ఘనంగా స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి సభాస్థలి వరకు వేలాది మంది వెంట నడిచారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అభివాదం చేస్తూ ముందుకు సాగుతుంటే ఉప్పొంగిపోయారు. మేడే నాడు పాలకుడి రూపంలో మా కోసం కష్టపడే కార్మికుడు వచ్చాడంటూ మురిసిపోయారు. చంద్రబాబునాయుడు మోసపూరిత పాలన.. బూటకపు హామీలు, కుట్రలను వినిపిస్తుంటే నిజమేనంటూ చేతులెత్తి చెప్పారు. మీ కోసం.. మీ ప్రాంత అభివృద్ధి కోసం.. మీ కష్టసుఖాల్లో అండగా ఉండేందుకు బరిలో నిలిచిన మీ బీసీ నాయకులకు అండగా ఉండాలంటూ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌ను పరిచయం చేసినప్పుడు చప్పట్లతో మద్దతు తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపిస్తామని మాట ఇచ్చారు.

- సంక్షేమ సారథికి జనం జేజేలు
- పరిపాలనాదక్షుడికి జన నీరాజనం
- మండుటెండను లెక్క చేయని జనం
- అభిమాన నాయకుడి వెంట సాగిన జనప్రవాహం
- అధికారం కోసం అంతమొందించే చంద్రబాబు కుట్రలను వివరించిన జగన్

బొబ్బిలి/విజయనగరం/చీపురుపల్లి:

సార్వత్రిక ఎన్నికల సమరం సమీపిస్తున్న తరుణంలో బొబ్బిలి ప్రజలు జయహో జగన్ అంటూ గర్జించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బొబ్బిలికి బుధవారం వచ్చిన అభిమాన నేత, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నా వెరవకుండా.. జననేతకోసం రోడ్లపైనే వేచి ఉన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగం ఆద్యంతం వింటూ ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. బొబ్బిలి పట్టణంలోని సంస్థానం ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ఉదయం 11.25 గంటలకు సీఎం చేరుకోగా..ఆయనతో పాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వై.వి.సుబ్బారెడ్డి వచ్చారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడి కుటుంబసభ్యులు హారతులతో స్వాగతం పలికారు. ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జెడ్పీచైర్మన్, వైఎస్సార్ సీపీ రీజనల్ డిప్యూటీ కో ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాస రావు, పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు తదితరులు స్వాగతం పలికారు.


ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్రగా వచ్చిన వేళ అభిమానుల కేరింత

మార్మోగిన జగన్నినాదం..

హెలిప్యాడ్ నుంచి సభాస్థలి వైపు ముఖ్యమంత్రి కాన్వాయ్ వస్తున్నప్పుడు దారిపొడవునా జనం జేజేలు పలికారు. ముఖ్యమంత్రి బస్సులోనుంచి ప్రజలకు అభివాదం చేస్తున్నప్పుడు ప్రజల ఆనందానికి అవధుల్లేవు. దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల మేర ప్రయాణించిన బస్సుతో పాటు ప్రజలు ముందుకు సాగారు. కాలేజీ రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా రైల్వేస్టేషన్ జంక్షన్, పాత కోర్టు కూడలి మీదుగా వస్తున్నప్పుడు దారి పొడవునా జనం జేజేలు పలికారు. జయజయ ధ్వానాలతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి కాన్వాయ్ వెంట ప్రజలు పరుగులెత్తారు. బస్సులో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఈ మార్గం గుండా వస్తున్నప్పుడు బొబ్బిలి రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. పోలీస్ స్టేషన్, శ్రీ కళాభారతి ఆడిటోరియం మీదుగా బహిరంగ సభా వేదిక ఉన్న లోకబంధు ఆడిటోరియం ప్రాంతానికి చేరుకున్నారు.

మీ వారే గెలిపించండి..

వైఎస్సార్‌సీపీ బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడిని సీఎం పరిచయం చేస్తూ మీలో ఒకరు, మీ అందరి వాడు, నాకు తండ్రి సమానుడైన శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నను గెలిపించండి. మీకు మంచి చేస్తాడు అన్నప్పుడు సభికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌ను పరిచయం చేస్తూ మంచి వాడు, సౌమ్యుడు అయిన శేఖర్ అన్నను ఎంపీగా గెలిపించాలని కోరినప్పుడు జనం నుంచి అలాగేనంటూ చేతులెత్తి మద్దతు తెలిపారు.








ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి జేజేలు పలుకుతున్న అభిమానులు

బొబ్బిలి...సిద్ధమేనా..?

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ ప్రాంతంలో బస్సు వేదికపై నుంచి ప్రసంగం ప్రారంభించినప్పుడు ముందుగా ప్రజలనుద్దేశించి బొబ్బిలి సిద్ధమేనా అని అడిగినప్పుడు ప్రజానీకం అంతా ఎండను సైతం లెక్క చేయకుండా సిద్ధమేనంటూ బిగ్గరగా కేరింతలు కొట్టారు. ప్రసంగం ప్రారంభంలో మైక్‌ను తడుతూ పిలవడంతో జనం ప్రతిస్పందనకు ఆ ప్రాంతమంతా దద్దరిల్లిపోయింది. ఎండను సైతం లెక్క చేయకుండా మీరు వేచిచూడడం అభినందనీయమని సీఎం అన్నప్పుడు ప్రజలు స్వాగతించారు. 14 ఏళ్ల సీఎంగా చేసి ప్రజలకు ఒక్క మంచి పని చేయలేదని, రాజకీయ జీవితమంతా కుట్రలు, మోసాలు, వెన్నుపోటు పొడవడం, కుర్చీ లాక్కోవడమేనంటూ చంద్రబాబు నీచరాజకీయ చరితను సీఎం వివరించినప్పుడు నిజమేనంటూ జనం మద్దతు తెలిపారు.

తరలివచ్చిన నాయకులు

బొబ్బిలిలో జరిగిన సీఎం సభకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలసిల రఘురాం, మాజీ మంత్రి పెద్దింటి జగన్‌మోహన్‌రావు, బొబ్బిలి, పార్వతీపురం నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు మావుడి శ్రీనివాసరావు, తూముల భాస్కరరావు, జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జి శంబంగి శ్రీకాంత్, మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ పోల అజయ్, నియోజకవర్గ ఇన్‌చార్జి శంబంగివేణుగోపాలనాయుడు, ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు తూముల రామసుధీర్, ఎంపీపీ శంబంగి లక్ష్మి, జెడ్పీటీసీ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్ర అభివృద్ధికోసం పనిచేస్తున్న అసలైన కార్మికుడు జగన్ అంటూ ప్లకార్డు ప్రదర్శిస్తున్న అభిమాని


జగన్‌ను చూసిన వేళ దివ్యాంగుడి ఆనందం


జగన్‌మోహన్‌రెడ్డికి జేజేలు పలుకుతున్న యువతులు


జగన్‌మామయ్యా అంటూ చిన్నారి కేరింత


దివ్యాంగుడిని ఆప్యాయంగా పలకరిస్తున్న సీఎం


ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి బొబ్బిలి వీణను బహూకరిస్తున్న శంబంగి కుటుంబ సభ్యులు


బొబ్బిలి సంస్థానం హైస్కూల్‌లోని హెలిప్యాడ్ వద్ద సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు తరలివచ్చిన జనం



క్లుప్తంగా

ఈవీఎంల పనితీరు పరిశీలన



స్ట్రాంగ్‌రూం వద్ద పరిశీలిస్తున్న రాష్ట్ర ఎన్నికల వ్యయ పరిశీలకుడు ప్రమోద్‌కుమార్ మెహర్దా

పాలకొండ: ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంల పనితీరును అరకు పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకుడు ప్రమోద్ కుమార్ మెహర్దా బుధవారం పరిశీలించారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద ఉన్న ఈవీఎంలను ఆయన ర్యాండమ్ చెక్ చేశారు. ఈ నెల 2,3 తేదీల్లో మరో మారు ఈవీఎంల పరిశీలన చేయాలని నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్‌ను ఆయన ఆదేశించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఎటువంటి లోపాలు ఉండకూడదని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని తహసీల్దార్ వరహాలును ఆదేశించారు. ఎన్నికల ముందు రోజు సిబ్బందికి మెటీరియల్ అందించేందుకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.

రెండవ ర్యాండమైజేషన్ పూర్తి



ర్యాండమైజేషన్ ప్రక్రియపై వివరిస్తున్న కలెక్టర్ నిషాంత్‌కుమార్

పార్వతీపురం: సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎంల) వినియోగానికి రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను బుధవారం పూర్తి చేశారు. అరకు పార్లమెంట్ (ఎస్టీ)స్థానానికి పోటీలో నిలిచిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ ప్రక్రియ జరిగింది. పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకుడు ప్రమోద్ కుమార్ మెహర్దా కార్యక్రమాన్ని పర్యవేక్షించగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిషాంత్‌కుమార్ నేతృత్వంలో కలెక్టరేట్‌లో ర్యాండమైజేషన్ చేపట్టారు. ర్యాండమైజేషన్ విధానాన్ని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఏయే ఈవీఎం ఏయే నియోజక వర్గానికి వినియోగించనున్నారో తెలియజేశారు. ఈవీఎంలు కేటాయించిన వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్.శోభిక, ఇన్‌చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవనాయుడు, ఎస్‌డీసీ ఆర్‌వీ సూర్యనారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డీఎంహెచ్‌ఓ



కలెక్టర్ నిషాంత్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న డీఎంహెచ్‌ఓ విజయభారతి

పార్వతీపురం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన డా. కె.విజయ పార్వతి..కలెక్టర్ నిషాంత్‌కుమార్‌ను కలెక్టరేట్‌లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇప్పటి వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా విధులు నిర్వహించిన డా.బగాది జగన్నాథ రావు మంగళవారం పదవీ విరమణ చేసిన సంగతి విదితమే. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన డా. కె.విజయ పార్వతి సీతంపేట డిప్యూటీ డీఎంహెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో మెరుగైన వైద్యసేవలు అందేలా కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆమెను కోరారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డా. టి జగన్‌మోహన్, ఆర్‌బీఎస్‌కే ప్రాజెక్ట్ అధికారి డా.రఘుకుమార్, ఎఫ్‌డీపీ నోడల్ అధికారి డా. వినోద్ తదితరులు ఉన్నారు.

జిల్లా ఓటర్లు 7,83,440మంది

నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
పాలకొండ	94,969	1,00,036	15	1,95,020
కురుపాం	94,336	99,736	42	1,94,114
పార్వతీపురం	93,514	96,292	11	1,89,817
సాలూరు	99,770	1,04,715	4	2,04,489
మొత్తం	3,82,589	4,00,779	72	7,83,440

పార్వతీపురం: జిల్లాలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకునే ఓటర్ల తుది జాబితాను కలెక్టర్ నిషాంత్ కుమార్ బుధవారం వెల్లడించారు. ఆ జాబితాలో జిల్లాలో 7,83,440మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. వారిలో మహిళలు 4,00,779మంది కాగా, పురుషులు 3,82,589మంది. జిల్లాలో అత్యధికంగా సాలూరు నియోజకవర్గంలో 2,04,489మంది ఓటర్లుండగా, అత్యల్పంగా పార్వతీపురం నియోజకవర్గంలో 1,89,817మంది ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిందని, స్వతంత్ర అభ్యర్థులకు వారి ఆప్షన్ మేరకు గుర్తులను కేటాయించామన్నారు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹140	₹250	₹260

అందమైన ఆరోగ్య భవంతులు

- నాడు- నేడు నిధులతో ఆస్పత్రులకు కొత్త హంగులు
- రోగులకు చేరువైన వైద్యసౌకర్యం



నిర్మాణంలో ఉన్న సీతంపేట మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి



పార్వతీపురం జిల్లా ఆస్పత్రి



నిర్మాణం పూర్తయిన పార్వతీపురం బాలల సత్వర వైద్య విభాగం

పార్వతీపురంటౌన్: పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రభుత్వ వైద్యశాలల రూపురేఖలు మారాయి. పార్వతీపురం పట్టణంలో జిల్లా ఆస్పత్రి, సాలూరు, పాలకొండ, సీతంపేటలలో ఏరియా ఆస్పత్రులు ఉన్నాయి. వాటితోపాటు మరో 3 కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లు, 37ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 5 అర్బన్ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. ఆస్పత్రుల్లో పాడైన ప్రతి భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధునికీకరించింది. ఇందులో భాగంగా నాడు-నేడు కింద కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల రూపురేఖలు మారాయి. ఇందుకోసం రూ.వందల కోట్లను ప్రభుత్వం ఖర్చుచేసింది. నూతన భవనాల్లో ఇప్పటికే 90శాతం పనులు పూర్తయ్యాయి.

అందుబాటులో అన్ని రకాల వైద్యసేవలు

కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఒక గైనకాలజిస్టు, ఒక పిడియాట్రిస్ట్, ఒక అనస్థీషియన్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, ఇద్దరు సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్థాయి వైద్యులు ఉంటారు. వారితో పాటు నర్సులు, ఇతర సిబ్బంది కలిపి ప్రతి సీహెచ్‌సీలో 31 పోస్టులు మంజూరు చేశారు. జిల్లాలో అన్ని చోట్ల వైద్యం సమయానికి అందుతోంది. ఆయా ఆస్పత్రుల పరిధిలో సాధారణ, సిజేరియన్ ప్రసవాలతో పాటు రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాల్లో గాయపడిన వారికి చికిత్సతో పాటు అత్యవసర మెడికల్ వైద్యాన్ని కూడా అందించేందుకు వైద్యులను నియమించారు. ఈ మేరకు ఆయా సీహెచ్‌సీ భవనాల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పిస్తున్నారు. పెద్ద పెద్ద జబ్బులకు మాత్రమే జిల్లా ఆస్పత్రులకు రోగులను రిఫర్ చేసే విధంగా వైద్యులను తీర్చిదిద్దారు.

ఆస్పత్రుల అభివృద్ధికి రూ.28.95కోట్లు

ఆస్పత్రి పడకల	సంఖ్య పెంపు	కేటాయించిన నిధులు
సాలూరు ఏరియా ఆస్పత్రి	30 నుంచి 100	రూ. 17 కోట్లు
కురపాం సీహెచ్‌సీ	30 నుంచి 50	రూ. 3 కోట్లు
భద్రగిరి సీహెచ్‌సీ	30 నుంచి 50	రూ. 8.95 కోట్లు
సీతంపేట ఏరియా ఆస్పత్రి	30 నుంచి 100	రూ. 19.07 కోట్లు
పార్వతీపురం జిల్లా ఆస్పత్రి	100 నుంచి 150	రూ.21.15 కోట్లు

ఏరియా, జిల్లా ఆస్పత్రుల్లో పడకల పెంపు

జిల్లా, ఏరియా ఆస్పత్రుల్లో అధునాతన వైద్యసేవలు అందుతున్నాయి. వైద్య పరీక్షల నిమిత్తం వేరే ప్రాంతానికి వెళ్లకుండా అధునిక ల్యాబ్ పరికరాలతో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా పడకల సంఖ్యను పెంచి మరింత ఎక్కువమందికి వైద్యసేవలు అందించేందుకు చర్యలు చేపట్టారు. పార్వతీపురం జిల్లా ఆస్పత్రిలో రూ. 21.15 కోట్లతో 100 నుంచి 150 పడకలకు పెంచారు. సీతంపేట ఏరియా ఆస్పత్రిలో రూ.19.07 కోట్లతో 30 నుంచి 100 పడకలకు పెంచుతూ నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు.

జిల్లాకు రెండు మల్టీస్పెషాల్టీ ఆస్పత్రులు

ఒకప్పుడు గిరిజన ప్రాంత ప్రజలు మెరుగైన వైద్యం కావాలంటే ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకుని సుదూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేది. గిరిజనులెవరూ వైద్యం అందక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో నూతనంగా ఏర్పడిన మన్యం జిల్లాలో మెరుగైన వైద్యసేవలు అందించాలనే సంకల్పంతో జిల్లాకు రెండు మల్టీస్పెషాల్టీ ఆస్పత్రులను ప్రభుత్వం మంజూరు చేసింది. గిరిజన గ్రామాలకు కేంద్రాలైన పార్వతీపురం, సీతంపేటలో ఒక్కో ఆస్పత్రికి రూ.49.29కోట్లు చొప్పున రెండింటికి రూ.98.58 కోట్లను మంజూరు చేశారు.

ఆస్పత్రుల రూపురేఖలు మారాయి



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మా కురుపాం ఆస్పత్రి రూపు రేఖలు మారాయి. నాడు-నేడు కార్యక్రమంలో పూర్తిస్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. గతంలో ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలంటే భయంవేసేది. కనీస వసతులు ఉండేవి కాదు. జగనన్న ప్రభుత్వంలో ఆస్పత్రుల రూపురేఖలు అందంగా మారాయి.

– మాలతీరావు, కురుపాం

గతం కన్నా మిన్నగా వైద్యసేవలు



పార్వతీపురం పెద్దాస్పత్రిలో గతం కన్నా మిన్నగా వైద్యసేవలు అందిస్తున్నారు. గతంలో ఆస్పత్రికి వెళ్తే సరిగా పట్టించుకునేవారు కాదు. జగన్ బాబు అధికారంలోకి వచ్చాక ఆస్పత్రుల రూపురేఖలు మారాయి. నాకు యాక్సిడెంట్ జరిగి చేయి విరిగింది. ఉచితంగా శస్త్రచికిత్స చేసి సమయానికి భోజనం అందించేవారు. 2017లో నా ఆరోగ్యం సరిగా లేక ఇక్కడే చేరాను. అప్పుడు కనీస వసతులు లేవు ఇప్పుడు సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నారు.

–నగిరి రామారావు,
పెదగుడబ, గరుగుబిల్లి మండలం

గతంలో రిఫర్ చేసేవారు



గతంలో పాలకొండ ఏరియా ఆస్పత్రిలో చేరిన రోగులకు చిన్నపాటి సమస్య అయినా శ్రీకాకుళం రిఫర్ చేసేవారు. ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు ఉండేవి కాదు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఏరియా ఆస్పత్రికి కోట్ల రూపాయలు వెచ్చించి ఆస్పత్రిరూపురేఖలు మార్చి, అధునాతన వైద్య పరికరాలు సమకూర్చారు. పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారు. ఫలితంగా రిఫర్ కేసులు తగ్గాయి.

– గవర ప్రవీణ్‌కుమార్,
అన్నవరం గ్రామం, పాలకొండ మండం

బాబుకు టాటా చెప్పిన తమ్ముళ్లు

- వైఎస్సార్‌సీపీలో చేరిన నర్సిపురం టీడీపీ కార్యకర్తలు



పార్వతీపురం టౌన్: వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

పార్వతీపురంటౌన్: పార్వతీపురం మండలంలోని నర్సిపురం గ్రామంలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. ఈ మేరకు బుధవారం గ్రామంలోని కాపు వీధికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు, వారికి చెందిన 40 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీ పార్వతీపురం అసెంబ్లీ అభ్యర్థి అలజంగి జోగారావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పిన అలజంగి జోగారావు వైఎస్సార్ సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అందరూ సహకరించాలని మళ్లీ మన జగనన్న ప్రభుత్వం తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరం ఒక సైనికుడిలా పనిచేసి ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో తర్లాడ శ్రీను, పారిశర్ల శంకరరావు, సుంకరి గంగరాజు, టి నాగభూషణ, చోడవరపు రాము, వి.ఈశ్వరరావులతో పాటు వారి కుటుంబసభ్యులు ఉన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పీఏసీఎస్ చైర్మన్ కాపారపు సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా జనరల్ సెక్రటరీ వెంపలి గురురాజు, పార్టీ సీనియర్ నాయకులు శెట్టి వెంకటరమణ, చెరుకుబిల్లి గంగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సాలూరు: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో రాజన్నదొర, పార్టీ నాయకులు

సాలూరులో 20 కుటుంబాలు

సాలూరు: పట్టణంలోని బంగారమ్మపేట, డబ్బివీధికి చెందిన సుమారు 20 కుటుంబాల వారు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. బంగారమ్మపేటలో వైఎస్సార్‌సీపీ నాయకుడు సింగారపు ఈశ్వరరావు ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎస్పీ సింగారపు శశిభూషణ్, కర్రి అప్పలస్వామి ఆధ్వర్యంలో డబ్బివీధికి చెందిన శంబాన రమణ తదితర 20 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి వైఎస్సార్‌సీపీ సాలూరు అసెంబ్లీ అభ్యర్థి పీడిక రాజన్నదొర పార్టీ కండువాలు వేసి వైఎస్సార్‌సీపీ లోకి సాదరంగా ఆహ్వానించారు. అందరూ సమష్టిగా పనిచేసి వైఎస్సార్‌సీపీకి అఖండ మెజార్టీని అందించాలని రాజన్నదొర కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగపండు అప్పలనాయుడు, పార్టీ నాయకులు జర్జాపు సూరిబాబు, జేసీఎస్ కన్వీనర్ గిరిరఘు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రి

- వైద్యరంగానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం
- వైఎస్సార్‌సీపీ సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి రాజన్నదొర



సాలూరు ఏరియా ఆస్పత్రిలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న రాజన్నదొర

సాలూరు: ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రులను తీర్చిదిద్దారని వైఎస్సార్‌సీపీ సాలూరు అసెంబ్లీ అభ్యర్థి పీడిక రాజన్నదొర అన్నారు. ఓ ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యం చేయించుకునే తనకు అవకాశం ఉన్నప్పటికీ, ఆయన ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే పలుమార్లు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్నారు. ఈ మేరకు బుధవారం సాలూరు పట్టణంలోని ఏరియా ఆస్పత్రికి వెళ్లి చెవి సంబంధిత పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వైద్యానికి పెద్దపీట వేశారన్నారు. అధునాతన పరికరాలు, సకల వసతులు, నిపుణులైన వైద్యులతో ప్రభుత్వ ఆస్పత్రులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కొత్త జీవం పోశారన్నారు. ఇటీవల తన భార్యకు యాక్సిడెంట్ కాగా ఈ ప్రభుత్వ ఆస్పత్రికే తీసుకువచ్చి చికిత్స చేయించినట్లు గుర్తుచేశారు. సాలూరులో త్వరలోనే వందపడకల ఆస్పత్రి నిర్మాణం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రానుందని స్పష్టం చేశారు.

వెనుకంజలో ఉన్న పీహెచ్‌సీలపై ప్రత్యేక దృష్టి

- డీఎంహెచ్‌ఓ విజయపార్వతి



సమమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.విజయపార్వతి

పార్వతీపురంటౌన్: జిల్లాలో వెనుకంజలో ఉన్న పీహెచ్‌సీలపై ప్రత్యేక దృషిట్ సారించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె. విజయపార్వతి అన్నారు. డీఎంహెచ్‌ఓ గా బుధవారం పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టిన ఆమె ఆరోగ్య కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు, కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆరోగ్య కార్యక్రమాల జిల్లా ప్రగతి నివేదడంలో జాప్యం లేకుండా శ్రద్ధ తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలోని 14 వార్డు అంగన్వాడీ కేంద్రంలో వ్యాధినిరోధక టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. దికలను పరిశీలించారు. ముఖ్యంగా గిరిజన, గిరిశిఖర ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు చేరువ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు, ఆర్బీఎస్‌కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఘుకుమార్, ఎఫ్‌డీపీ నోడల్ అధికారి డాక్టర్ వినోద్, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సుకుమార్, అఫ్తాల్మిక్ ఆఫీసర్ నగేష్‌రెడ్డి, కార్యాలయం సూపరింటెండెంట్ కామేశ్వర రావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

త్వరగా ఏర్పాట్లు పూర్తిచేయాలి

- కలెక్టర్ నిషాంత్‌కుమార్



కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ నిషాంత్‌కుమార్

పార్వతీపురం: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు కేటాయించి డా.వైఎస్ఆర్ ఉద్యాన కళాశాలలో కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటును కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిషాంత్‌కుమార్ బుధవారం పరిశీలించారు. ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి అరకు పార్లమెంట్‌తో పాటు పార్వతీపురం, సాలూరు, పాలకొండ, కురుపాం అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కోసం ఉద్యాన కళాశాలలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు గదులు, కంట్రోల్ రూమ్, ఏర్పాటు చేయాల్సిన వివిధ విభాగాలను నిశితంగా పరిశీలించారు. వివిధ శాఖలకు కేటాయించిన పనుల పురోగతిని సమీక్షించారు. రెవెన్యూ, రోడ్లు భవనాలు, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ శాఖల అధికారులకు వారికి అప్పగించిన పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాల్స్ వద్ద సీసీటీవీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్.శోభిక, కంట్రోల్ రూమ్ ఇన్‌చార్జ్, ఎస్‌డీసీ ఆర్‌వీ సూర్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బి. సత్యనారాయణ, రహదారులు భవనాల శాఖ ఇంజినీరింగ్ అధికారి ఎస్. వేణుగోపాలరావు, ఈపీడీసీఎల్ ఈఈ పి.త్రినాథ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

• ఓటర్లతో మమేకం

ప్రచార పర్వం

సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ అధికార పీఠంపై కూర్చుండబెట్టడమే ఆశయం. ఎర్రటి ఎండ కాస్తున్నా, వెనక్కి తగ్గేది లేదంటూ ఓటర్ల మద్దతు కోరేందుకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. తమను కలిసేందుకు వస్తున్న అభ్యర్థులు ఆయా గ్రామాల్లోని ఓటర్లు ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారు.

- సాక్షి నెట్‌వర్క్



సాలూరు: బంగారమ్మపేటలో ఎన్నికల ప్రచారం సందర్భంగా నీ మేలు మరువలేమన్నా అంటూ వైఎస్సార్‌సీపీ సాలూరు అభ్యర్థి రాజన్నదొరను ఆప్యాయంగా ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు



సీతంపేట: జొనగలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి



పార్వతీపురంటౌన్: 18వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు



కొమరాడ: రాజ్యలక్ష్మీపురంలో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

Format C-7

(for political parties to publish inthe newspapers, social media platforms & website of the party)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates.

(As per the Commission's directions issued in pursuance of the Order dated13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) no. 2192 of 2018 in WP(C) no. 536 of 2011)

Name of Political Party:YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
***Name of the Election: Andhra Pradesh Legislative Assembly**
Name of State/ ~~UT~~: ANDHRA PRADESH
Name of the Constituency –12 - Parvathipuram
Name of the candidate – ALAJANGI JOGARAO

Sl.No.			
1.	Criminal antecedents		
	a.	Nature of the offences	1.Disobedience to orders promulgated by the government servant (MCC Rules) under Section 188 of I.P.C. 2. For conducting a meeting with volunteers by violating the MCC rules and thereby quarrel took place.On 14.04.2024 at about 13.30 hours while the complaint was present at his party office, he got information that AlajangiJoga Rao, M.L.A under Sections 379, 323 R/W 34 I.P.C 3(1)(S), 3(2)(VA)S.C S.T (POA) Act.
	b.	Case no.	1.Crime No. 57/2024 of Parvathipuram Town P.S, D.D.R. No. 1831/2024. 2.Cr. No. 91/2024 Parvathipuram Rural PS Case number not allotted.
	c.	Name of the Court	1.Judicial first Class Magistrate, Parvathipuram. 2.Not applicable
	d.	Whether charges have been framed or not (Yes/No)	NO
	e.	Date of conviction, if any	Not Applicable
	f.	Details of punishment undergone, if any	Not Applicable
	g.	Any other information required to be given	Not Applicable
2.	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)		The Candidate had worked for laying a road to Chakkarapalli village in Balijapetmandal and was felicitated through 'Palabhishekam' (showering of milk) by the villagersand also the candidate has an impeccable record in her constituency in serving poor and serving the society at large. The candidate has being involved in various activities benefitting the societies.
3.	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)		The other candidates if having no without criminal antecedents Could not be selected other than the candidate why because the candidate Alajangi Jogaraois a fit candidate for MLA to the AP Legislative Assembly. The Selected candidate is dynamic leader and dedicated worker in the constituency and also to the YSR Congress party. The case lodged against him is politically motivated and false case is foisted against him and there will be no adverse out come against the alleged the accused.

Name of the Constituency –12 - Parvathipuram
Name of the candidate – ALAJANGI JOGARAO and so on

Name of Political Party:YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
***Name of the Election: Andhra Pradesh Legislative Assembly**
Name of State/ ~~UT~~: ANDHRA PRADESH
Name of the Constituency –11 - Kurupam
Name of the candidate – PAMULA PUSHPA SREEVANI

Sl. No.			
1.	Criminal antecedents		
	a.	Nature of the offences	to breach the public peace by wrongfully restraining people from their way with common object and caused nuisance in the town
	b.	Case no.	CC No. 29/2018
	c.	Name of the Court	Judge Special Court for the trail of cases relating to Elected M.ps and M.L.As Vijayawada.
	d.	Whether charges have been framed or not (Yes/No)	NO
	e.	Date of conviction, if any	Not Applicable
	f.	Details of punishment undergone, if any	Not Applicable
	g.	Any other information required to be given	Not Applicable
2.	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)		The candidate is an Indian politician who served as the 11th deputy Chief Minister and minister of Tribal Welfare Department of Andhra Pradesh from 8 June 2019 to 7 April 2022. And also the candidate has an impeccable record in her constituency in serving her poor and serving the society at large. The candidate has being involved in various activities benefitting the societies.
3.	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)		The other candidates if having no without criminal antecedents Could not be selected other than the candidate why because the candidate Pamula Pushpa Sreevani is a fit candidate for MLA to the AP Legislative Assembly. The Selected candidate is young and dynamic and dedicated worker to the YSR Congress party and the case lodged against her is politically motivated and false case is foisted against her and there will be no adverse out come against the alleged the accused.

Name of the Constituency – 11 - **Kurupam**
Name of the candidate- **PAMULA PUSHPA SREEVANI** and so on

Sd/ LellaAppi Reddy
State General Secretary
YuvajanaSramikaRythu Congress Party

పోక్సో కేసులో ముద్దాయికి జైలు, జరిమానా

విజయనగరం క్రైమ్: పోక్సో కేసులో ముద్దాయికి ఏడాది జైలు, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి తీర్పు వెల్లడించినట్లు బొబ్బిలి రూరల్ సీఐ ఎస్.తిరుమలరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామభద్రపురం మండలం కోటశిర్లాం గ్రామానికి చెందిన గర్భాపు వినయ్‌కుమార్ 2020లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న మైనర్ బాలిక వెంటపడి నమ్మించి లైంగిక నేరానికి పాల్పడినట్లు బాలిక అమ్మమ్మ రామభద్రపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్ఐ కృష్ణమూర్తి కేసు నమోదు చేశారన్నారు. కేసులో అప్పటి బొబ్బిలి ఏఎస్పీ గౌతమీశాలీ దర్యాప్తు చేసి, నిందితుడ్ని అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. కేసు లో రామభద్రపురం ఎస్ఐ జ్ఞానప్రసాద్ సకాలంలో సాక్షులను, ఆధారాలను న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. నిందితుడిపై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి ముద్దాయికి ఏడాది జైలు, వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారన్నారు. నిందితుడిపై నేరం నిరూపణయ్యే విధంగా పోలీసుల తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మామూరి శంకరరావు వాదనలు వినిపించారు. బొబ్బిలి రూరల్ సీఐ తిరుమలరావు పర్యవేక్షణలో రామభద్రపురం ఎస్ఐ జ్ఞానప్రసాద్, హెచ్‌సీ గణేష్, సీఎంఎస్ హెచ్‌సీ రామకృష్ణ ప్రాసిక్యూషన్‌లో సహాయ, సహకారాలను అందించారని సీఐ తెలిపారు.

పెన్షన్ ఇవ్వరా... ఇదేందయ్యా..!



పురిటిపెంట సచివాలయ సిబ్బందిని పెన్షన్ డబ్బులు అడుగుతున్న రమణమ్మ

గజపతినగరం రూరల్: గడిచిన రెండు నెలలు గా పింఛన్ల కోసం ఇబ్బందులు తప్పడం లేదు.. గతంలో ఒకటో తేదీనే ఇంటికి వలంటీర్ వచ్చి పింఛన్ ఇచ్చేవాడు... ఇప్పుడు ఎక్కడిస్తారో తెలియని పరిస్థితి నెలకొందంటూ పురిటిపెంట గ్రామానికి చెందిన బడుగొంటి రమణమ్మ అనే వితంతువు సచివాలయ సిబ్బందికి గోడు వినిపించింది. ఆమె విశాఖలోని బంధువుల ఇంట్లో ఉంటూ.. పింఛన్ కోసం ఎప్పటివలే పురిటిపెంట గ్రామ సచివాలయానికి వచ్చింది. పింఛన్ కోసం వాకబు చేయగా.. నేరుగా బ్యాంకు ఖాతాలోనే రెండు మూడు రోజుల్లో పింఛన్ పడుతుందని సిబ్బంది చెప్పడంతో ఒక్కసారి గా ఏడుపు ముఖం పెట్టేసింది. ఇదేం విడ్డూరం బాబూ ప్రతినెలా 1వ తేదీన ఇలా రాగానే అలా పెన్షన్ ఇచ్చేసేవారు.. ఇప్పుడేమో మూడు రోజులు పడుతుందని చెబుతున్నారు.. అప్పటి దాక ఎలా బతికేది అంటూ నిట్టూర్చింది. పింఛన్ దారులను ఇబ్బంది పెట్టిన వారికి మా ఉసు రు తగులుతుందంటూ శాపనార్థాలు పెట్టింది. జగన్ తమ్ముడు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే మాలాంటి వారికి ఇలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొంది.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారం

- చంద్రబాబు, ఎల్లోమీడియా, టీడీపీ సోషల్ మీడియాతో పాటు, ఐవీఆర్‌ఎస్‌ల తప్పుడు ప్రచారం
- ఇది ఎన్నికల నిబంధనలకు విరుద్ధం
- చంద్రబాబు అండ్‌కోపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై మోదీ, అమిత్ షాను చంద్రబాబు నిలదీయగలడా?
- ప్రశ్నించిన డిప్యూటీ సీఎం పీడీక రాజన్నదొర



మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

సాలూరు: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు, ఎల్లో మీడియా, టీడీపీ సోషల్ మీడియాతో పాటు ఐవీఆర్‌ఎస్‌ల ద్వారా ప్రజలకు ఫోన్‌కాల్స్ చేసి దుష్ప్రచారం చేస్తున్నారని, వీరిపై ఎన్నికల అధికారులు స్పందించి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ సాలూరు అసెంబ్లీ అభ్యర్థి పీడిక రాజన్నదొర కోరారు. సాలూరు పట్టణంలోని తన స్వగృహంలో స్థానిక విలేకర్లతో ఆయన బుధవారం మాట్లాడారు. ఎన్నికల వేళ రైతులు, ప్రజల్లో అపోహ కలిగించేలా ప్రతిపక్ష పార్టీలు, వారి అనుకూల మీడియాలు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలు చేయాలని సిఫార్సు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం దీనిని ఇంకా పరిగణనలో తీసుకోలేదని, పరిశీలనలోనే ఉందని స్పష్టంచేశారు. ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు–భూరక్ష పథకం కింద భూ వివాదాలను దూరం చేస్తూ సమగ్ర సర్వేచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. ప్రభుత్వ, జిరాయితీ, దేవదాయశాఖ, అటవీ భూముల హద్దులను కచ్చితంగా గుర్తించేందుకు, రైతులకు శాశ్వత హక్కులు కల్పించేందుకు సర్వే దోహదపడుతోందన్నారు. ఎన్నికల వేళ ప్రజల్లో గందరగోళం సృష్టించే దురుద్దేశంతో చంద్రబాబు అండ్ గ్యాంగ్ రైతుల్లో లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని తెలిపారు. చంద్రబాబుకు దమ్ముంటే కేంద్రప్రభుత్వం తీసుకొస్తున్న ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపై మోదీ, అమిత్‌షాలను ప్రశ్నించాలని సవాల్ విసిరారు. చట్టంపై జరుగుతున్న దుష్ప్రచారంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. రాష్ట్ర, జిల్లా ఎన్నికల అధికారులు, సాలూరు అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దీనిపై స్పందించి, దుష్ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సారి ఎవరికి మూడుతుందో..?

- మొబైల్స్ జాగ్రత్తగా పెట్టుకోవాలి
- 2019లో నాగార్జున రెండు, మూడు మొబైల్స్ కొనుగోలు చేసి ఇచ్చాడు
- మొబైల్స్ కొనడానికి ఇప్పుడు నాగార్జున లేడు
- నేడు చీపురుపల్లిలో బాలయ్య పర్యటన

చీపురుపల్లి: తమ్ముళ్లూ బహుపరాక్.. దగ్గరకు వెళ్లారా చెంప పగిలిపోతుంది.. సెల్ దొరికిందా పగిలిపోతుంది.. ఈ సారి ఎవరికి మూడుతుందో.. ఇదీ ప్రస్తుతం చీపురుపల్లిలో జోరుగా సాగుతున్న చర్చ. ఎందుకంటే గురువారం చీపురుపల్లిలో సినీనటుడు నందమూరి బాలకృష్ణ పర్యటన ఉంది. దీనితో 2019 నాటి బాలయ్య బాదుడు జ్ఞాపకాలు స్థానికులు, కార్యకర్తల్లో చర్చకు వస్తున్నాయి. 2019లో ఎన్నికల ప్రచారానికి వచ్చిన బాలయ్యను చూసేందుకు నియోజకవర్గంలోని పలువురు అభిమానులు వచ్చారు. సినీ నటుడు కావడంతో ఫొటోలు తీసుకునేందుకు ఎగబడ్డారు. దీనితో సహనం కోల్పోయిన బాలయ్య నియోజకవర్గంలో ప్రవేశించినప్పటి నుంచే గుర్ల వద్దనే అభిమానులపై విరుచుకుపడి దొరికిన వాడిని దొరికినట్లు బాదడం ప్రారంభించారు. అంతేకాకుండా చీపురుపల్లి పట్టణంలో ఇద్దరి అభిమానులను కొట్టి వారి నుంచి మొబైల్స్ లాక్కుని రోడ్డుకు కొట్టాడు. దీనితో అభిమానులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. అప్పటి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి నాగార్జున సెల్ ఫోన్లు కొనుగులు చేసి వారికి ఇచ్చినట్లు పార్టీ వర్గాలే చెప్పుకున్నాయి. ఈ నేపథ్యంలో నేడు బాలయ్య వస్తుండడంతో 2019 నాటి జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకుంటూ ఈ సారి ఎవరికి మూడుతుందో అని చర్చించుకుంటున్నారు.

తొలిరోజు 81.72 శాతం పింఛన్ల పంపిణీ

విజయనగరం అర్బన్: జిల్లాలో సామాజిక పింఛన్ల పంపిణీ బుధవారం 81.72 శాతం పూర్తయింది. నెలలో తొలిరోజు ఆదివారం అయినప్పటికీ అధికారుల ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది పింఛన్ల పంపిణీని యథావిధిగా చేపట్టారు. ఎన్నికల మోడల్ కోడ్ అమలులో ఉన్న కారణంగా ఈ నెల పింఛన్ల పంపిణీ నిబంధనలు మార్చిన విషయం తెలిసిందే. దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్న వారు, మంచం మీద ఉన్న రోగులు, చక్రాల కుర్చీలకు పరిమితమైనవారు, సైనిక్ వెల్ఫేర్ పెన్షనర్లకు ఇంటింటికీ వెళ్లి అందజేశారు. మొత్తం పెన్షనర్లలో 68,944 మందికి ఇంటివద్ద అందజేస్తుండగా, మిగిలిన 2,13,959 మందికి డీబీటీ విధానంలో బ్యాంకు ఖాతాలకు జమచేసినట్లు డీఆర్‌డీఏ పీడీ కళ్యాణ్‌చక్రవర్తి తెలిపారు. జిల్లాలోని 14 రకాల పింఛన్లు 268,944 మందికి పంపిణీ చే యాల్సి ఉంది. వీరిలో 68,944 మందికి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేయాల్సి ఉండగా, తొలి రోజు 81.72 శాతంతో 56,338 మందికి పంపిణీ చేయడంలో జిల్లా మూడో స్థానంలో నిలిచిందని పీడీ తెలిపారు. బ్యాంకు ఖాతాలకు జమచేసిన పింఛన్లదారుల సంఖ్య తెలియాల్సి ఉంది.

జగన్ అంటేనే నమ్మకం

- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు
- టీడీపీవి బూటకపు హామీలు
- మంత్రి బొత్స సత్యనారాయణ



దమరసింగి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ, పక్కన జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

గుర్ల: జగన్ అంటేనే నమ్మకమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మండలంలోని మణ్యపురిపేట, దమరసింగి, కెల్ల, గుర్ల, గోషాడ గ్రామాల్లో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో మంత్రి బొత్స సత్యనారాయణకు పూలమాలలు వేసి, హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో బొత్స మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డికి మాటిస్తే ఆచరణలో పెట్టడమే తెలిసిన సిద్ధాంతమన్నారు. డ్వాక్రా మహిళల రుణాలను నాలుగు విడతలుగా మాఫీచేసి ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. ఇంటింటికీ సంక్షేమ పాలన అందించారన్నారు. ఇదే పాలన కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ చంద్రబాబు అండ్ కో చెప్పిన అబద్ధపు హామీలను నమ్మొద్దన్నారు. 2014లో 600 హామీలిచ్చిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక నెరవేర్చకుండా అన్నివర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక యథావిధిగా జూన్ 4 తర్వాత సంక్షేమ పథకాలన్నీ వలంటీర్లు ద్వారా మీ ఇంటి ముంగిటకే వస్తాయని చెప్పారు. బెల్లానపేటలో భూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు.

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పింఛన్ నగదును ఇంటి వద్దకు రాకుండా చంద్రబాబు నాయుడు అడ్డుకున్నారని, అవ్వాతాతల ఉసురు టీడీపీ నాయకులకు తగులుతుందన్నారు. అమలు కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేయడానికి టీడీపీ నాయకులు వస్తున్నారని, గతంలో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించాలని కోరారు. చీపురుపల్లి నియోజకవర్గానికి రాష్ట్రస్థాయిలో గౌరవం తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకే దక్కుతుందన్నారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి బొత్సతో పాటు ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో ధీరా ఫౌండేషన్ అధినేత బొత్స సందీప్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కె.వి సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యుడు శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, జేసీఎస్ కన్వీనర్లు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదనరావు, పార్టీ మండలాధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, మణ్యపురిపేట, దమరసింగి, కెల్ల, గుర్ల, గోషాడ సర్పంచ్‌లు బడుగంటి హైమవతి, మీసాల కల్యాణి, కెల్ల పైడిరాజు, ఇజ్జిరోతు రమణమ్మ, రౌతు ఆదిలక్ష్మి, స్థానిక నేతలు బడుగంటి వెంకటరమణ, మీసాల ప్రసాద్, కెల్ల వెంకటరమణ, కొంచాడ ఈశ్వరరావు, కెల్ల సురేష్, ఇజ్జిరోతు ప్రసాద్, రౌతు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి బొత్స సత్యనారాయణకు స్వాగతం పలుకుతున్న కెల్ల గ్రామస్తులు

ఈతకు వెళ్లిన విద్యార్థి మృతి

విజయనగరం క్రైమ్: సరదాగా స్నేహితులతో కలిసి ఈత నేర్చుకోవడానికి వెళ్లిన విద్యార్థి నీట మునిగి మృతి చెందిన సంఘటన టూటౌన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ మేరకు బుధవారం పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక మంచుకొండ సత్రం వద్ద నివాసం ఉంటున్న తోట చరణ్ (15) ఈత నేర్చుకోవడానికి మంగళవారం నలుగురు స్నేహితులతో కలిసి గాజులరేగ శివారులో ఉన్న బా వికి వెళ్లాడు. రాత్రయినా ఇంటికి రాకపోయే సరికి తండ్రి దుర్గారావు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన పోలీసులు ఈతకు వెళ్లినట్లు తెలుసుకుని బుధవారం ఉదయం గజ ఈతగాళ్లతో బావిలో వెతికించారు. చరణ్ మృతదేహం బయటకు రావడంతో కుటుంబ సభ్యులు కన్నీంటి పర్యంతమయ్యారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు టూటౌన్ ఏఎస్ఐ పైడితల్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.